విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి

విశాలాంధ్ర -భీమవరం : విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాలు వినియోగ దారుల శాఖ మంత్రి డాక్టర్ కారు మూరి నాగేశ్వరరావు తెలిపారు. జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా తల్లులకు అండగా

ఉండేందుకు 2022-23 విద్యా సంవత్స రానికి రాష్ట్రంలోని 42,61,965 తల్లుల ఖాతాల్లో వరుసగా నాలుగో విడత ఆర్థిక సాయం రూ.6,393 కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నుండి బుధవారం ఉదయం బటన్ నొక్కి నగదు మొత్తాన్ని తల్లుల ఖాతాల్లో జమ చేశారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అమ్మ ఒడి కార్యక్రమంలో మంత్రి కారుమూరి, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, శాసన మండలి సభ్యులు జయ మంగళం వెంకటరమణ, వంకా రవీంద్రనాథ్, తదితరులు పాల్గొని ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కారుమూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కొట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి కార్యక్రమాలను ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ నేడు అన్ని పాఠశాలలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకు నేందుకు అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా ఎస్పి యు.రవి ప్రకాష్ మాట్లాడుతూ నేడు ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వం విద్యార్థులకు వసతులను కల్పించిందని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే మీరందరూ బాగా చదువుకోవాలని తెలిపారు. శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం, మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియేట్ వరకు చదువుకుంటున్న విద్యార్థులకు సంబంధించి 1,43,534 మంది తల్లుల ఖాతాలలో నేడు రూ.215.30 కోట్లను నేడు జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు వివిధ పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చివరిగా అమ్మ ఒడి కింద రూ.215.30 కోట్ల నమూనా చెక్ ను మంత్రి కారుమూరి, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదగా విద్యార్థుల తల్లులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఏ ఎపిఓ పి. శ్యాంసుందర్, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాల దేవి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టు కుటుంబరావు, భీమవరం మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ కె.టి. సుధాకర్, తహసిల్దార్ వై.రవి కుమార్, స్థానిక నాయకులు గాది సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అమ్మఒడి పథకం ద్వారా 259.43 కోట్లు జమ

- జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి వెల్లడి

విశాలాంధ్ర-ఏలూరు: జగనన్న అమ్మఒడి పథకం 4వ విడత క్రింద 2022-23 సంవత్సరానికి జిల్లాలో 1,72,956 మంది తల్లుల ఖాతాలకు 259.43 కోట్లు ఆర్థిక సహాయం జమ చేసినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి తెలియజేశారు.

బుధవారం కలెక్టరేట్లో గోదావరి సమావేశ మందిరంలో జగనన్న అమ్మఒడి పథకం నాలుగవ విడత ఆర్థిక సహాయ పంపిణీ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి ఏవి ఎస్ ఎస్ మూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి రవి సాగర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో పాల్గొన్న రాష్ట్ర స్థాయి అమ్మఒడి సహాయ పంపిణీ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం అమ్మ ఒడి 4వ విడత కార్యక్రమం క్రింద జిల్లాలో అర్హత కలిగిన 1,72,956 మంది తల్లుల ఖాతాలకు ముఖ్యమంత్రి బటన్ నొక్కడం ద్వారా జమ చేసిన 259.43 కోట్లు మొత్తానికి నమూనా చెక్కును విద్యార్థులు, తల్లుల బృందానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ చంద్రశేఖర్, డిఇవిఓ ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు తిరిగిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెం-1 ఎంపిటిసి పరిధిలో ఎమ్మెల్యే ఎలీజా రెండో రోజైన బుధవారం గడపగడప మన ప్రభుత్వం కార్యక్ర మంలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి మంచి స్పందన వచ్చినా స్థానిక సమస్య లను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. డ్రైన్లు, రహదారులు

లేవని, వీటి నిర్మాణం చేపట్టాలని కోరారు. డ్రైన్లు లేకపోవటం వల్ల ఇళ్ళ మధ్య మురికి నీరు నిల్వ ఉంటుందని మురికినీరు మధ్యలో జీవనం సాగించాల్సి వస్తుందని ఎమ్మెల్యే ముందు ఆవేదన వెలిబుచ్చారు. దీనిపై ఎమ్మెల్యే కంటే స్థానిక నాయకులే జోక్యం చేసుకుని ప్రజలకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. దీనిపై ప్రజలు సంతృప్తి చెందలేదు. ఎమ్మెల్యే జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక, మండల స్థాయి నాయకులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ పత్రిక ప్రకటన

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా. నా క్లైయింట్ అయిన ఏరిచర్ల రాజశేఖర్ తండ్రి ముసలయ్య, గణపవరం అనువారు నాకిచ్చిన సంజాయిషీ మేరకు యీ బహిరంగ పత్రిక ప్రకటన యివ్వడమైనది. ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై నా క్లైయింట్‌కునూ సదరు గ్రామ నివాసైన విప్పర్తి అరమ్మ భర్త ఏసుకు సివిల్ వివాదం జరుగుచున్నదని. ఈ షెడ్యూలు దాఖలా ఆస్తిపై గౌరవ తాడేపల్లిగూడెం కోర్టునందు సివిల్ వాజ్యం దావా OS 286/2016 జరుగుచూ మరియు దావా నిమిత్తమై అప్పీల్ నిల్వలో ఉన్నది. ఇట్లు వుండగ సదరు విపర్తి అవమ్మ షెడ్యూలు దాఖల ఆస్తిని అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నం చేయుచున్నదని తెలియవచ్చినది.

కావున, సదరు షెడ్యూలు దాఖల ఆస్తిపై ఎలాంటి లావాదేవీలు లేదా అన్యాక్రాంతము జరిపిన అట్టి లావాదేవీలు చెల్లనేరవనియు అవి నా క్లయింట్ బద్దకించవని తెలియజేయటమైనది. అందుకు విరుద్ధంగా జరిపిన యెడల వారిపై చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని, అందులకు అయ్యే యావత్తు వ్యయమును కూడా బాధ్యులగుతురని తెలుపుతూ యీ బహిరంగ పత్రిక ప్రకటన ఇవ్వడమైనది.

షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా. రిజిస్ట్రేషన్, గణపవరం సబ్ రిజిస్ట్రేషన్, హరిజనపేట, D.No. 2-15, R.S.No. 244/2, య. 54 గజములు అందలి యిల్లుకు హద్దులు.

తూర్పు: పంచాయతీ రోడ్డు. **దక్షిణం:** దండే సేవక్ ఇల్లు. **పడమర:** బుంగ సుబ్బయ్యగారి స్థలం. ఇల్లు. **ఉత్తరం:** కొక్కిరాల రాజారావు గారి ఇల్లు.

తాడేపల్లిగూడెం
తేది. 28-6-2023

సం/- **తేళ్ళ జోసఫ్,** అడ్వకేటు
తాడేపల్లిగూడెం. సెల్: 98484 69807

పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించాలి

సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర-తణుకు: ప్రజలకు మోయలేని భారంగా పరిణమించిన విద్యుత్ ఛార్జీల పెంపు తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ పశ్చిమ గోదావరిజిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. విద్యుత్ భారాలు ఉపసంహరణ కోరుతూ వామపక్షాల రాష్ట్ర వ్యాపిత కార్యాచరణలో భాగంగా బుధవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన, ధర్నా నిర్వహించి విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ ఎం. డి.సాధిక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోనాల భీమారావు, సీపీఎం తణుకు పట్టణ కార్యదర్శి పివి ప్రతాప్ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలతో పాటు ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభు త్వం విద్యుత్ భారాలు తొలగించా లని కోరారు. ప్రభుత్వం దిగిరాక పోతే విద్యుత్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామ న్నారు. సీపీఐ పట్టణ కార్య దర్శి బొద్దాని నాగరాజు ఏరియా కన్వీనర్ టి. అప్పలస్వామి, గుబ్బల వెంకటేశ్వరరావు, బొద్దాని మురళీ కృష్ణ, పుట్టా అమ్మిరాజు, పెండ్యాల దత్తాత్రేయ ప్రసాద్, బొద్దాని కృష్ణ కిషోర్, శారెపల్లి శ్రీనివాస్, నుడగల అప్పారావు, నూనె రాధాకృష్ణ ,వామపక్షాల నాయకులు కామన మునిస్వామి, గార రంగా రావు, అజయ్ కుమారి, పి. ఎల్. ఎస్ రావు, పి. డి. మూర్తి, గుబ్బల గోపి తదితరులు పాల్గొన్నారు.

మంచి సేవకుడిని కోల్పోయాం

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-వేలేరుపాడు: నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే మంచి సేవకుడిని కోల్పోయామని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆవేదన వ్యక్తం చేశారు. పూచిరాల శాఖ సీపీఐ కార్యదర్శి, వార్డు మెంబర్ కట్టి గోపాలరావు

ఈనెల 6న మృతి చెందిన విషయం విధితమే. ముందుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కారం దారయ్య స్తూపం వద్ద జెండా ఆవిష్కరించగా, కృష్ణ చైతన్య గోపాలరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్తూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారి ఇంటి వద్ద ఆ శాఖ కార్యదర్శి సొడే కన్నారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించడమే కాకుండా గ్రామ సమస్యల పరిష్కారం కోసం పరితపించే వ్యక్తిని కోల్పోవటం చాలా బాధాకరమన్నారు. యువకుడు, ఉత్సాహవంతమైన వ్యక్తి అకస్మాత్తుగా చనిపోవడం వారి కుటుంబానికే కాకుండా పార్టీకి తీరని లోటన్నారు. . సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర మధు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్ట వీరయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కంగాల గంగరాజు, వార్డు సభ్యులు పిట్ట సాయమ్మ, పిట్ట జయమ్మ, వివిధ శాఖల కార్యదర్శిలు తదితరులు గోపాలరావు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అగ్నిప్రమాద కుటుంబానికి అండగా నిలవండి

విశాలాంధ్ర-వేలేరుపాడు: ఇటీవల అగ్ని ప్రమాదం వలన సర్వం కోల్పోయిన కుటుంబానికి దాతలు అండగా నిలవాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. ఎర్రబోరులోని అగ్ని ప్రమాద బాధిత కుటుంబమైన కెచ్చెల అభిమన్యరెడ్డికి సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో రూ.2వేలు

నగదు, స్టీల్ సామగ్రిని జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య అందజేశారు. కట్టు బట్టలతో మిగిలిన ఆ కుటుంబాన్ని మరింత మంది దాతలు మనవతాదృకృథంతో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పునరావాసం కల్పించి వారికి పూర్తి ప్యాకేజీ ఇచ్చి ఈ ప్రాంతం నుండి తరలించే వరకు నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండాలన్నారు.

రాష్ట్ర సమితి సభ్యులు మునీర్‌కు పరామర్శ: అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్‌ను వేలేరుపాడులోని వారి ఇంటివద్దకు వెళ్లి కృష్ణ చైతన్య పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని, చికిత్స వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్ర మంలో ఏపీజీఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య,

మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయితా సురేష్, పిట్టా వీరయ్య, కురిమేళ్ళ వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎర్ర మధు తదితరులు పాల్గొన్నారు.

క్రొవ్విడి ప్రజల ఆందోళనకు టీడీపీ, సిపిఎం సంఘీభావం

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం క్రొవ్విడి ప్రజల ఆందోళనకు తెలుగుదేశం పార్టీ, సీపీఎం సంఘీభావం తెలిపారు. బుధవారం క్రొవ్విడి గ్రామం తెలుగుదేశం ఏలూరు పార్లమెంటు అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు గ్రామస్తులకు మద్దతు పలికారు. గతంలో

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అప్పటి పర్యాటక శాఖ మంత్రి వట్టి వసంత కుమార్ అప్పటి ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన స్వజలదార వాటర్ ప్లాంట్ ను మంగళవారం అధికార పార్టీ నాయకులు వాటర్ ప్లాంట్ లో ఉన్న సామానులు మెటీరియల్‌ను ఊరి చివర పడవేసి చితక్కొట్టి పనికిరాకుండా చేశారని వారు విమర్శించారు. వాటర్ ప్లాంట్ నిర్మాణాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ క్రొవ్విడి గ్రామ ప్రజలు ధర్నా చేశారు. ఈ ఆందోళనకు తెలుగుదేశం నాయకులతోపాటు సిపిఎం నాయకులు సంఘీభావం తెలిపారు. తహసిల్దార్ సాయి రాజు, ఎంపీడీవో విజయ కుమారి వచ్చి విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటాం హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఆందోళనలో సిపిఎం నాయకులు నారపల్లి రమణారావు, కోన శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు ఆరిమిల్లి కనకారావు, షేక్ గఫర్ ఖాన్, తాడి శ్రీనివాసరావు, పుప్పాల నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ ఫలాలే రానున్న ఎన్నికలకు రథసారథులు

విశాలాంధ్ర-ఉండి: జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికలకు రథసారదులుగా పని చేస్తాయని డిసిసిబి చైర్మన్ ఉండి నియోజకవర్గ ఇన్చార్జి పివిఎల్ నరసింహారాజు అన్నారు. మండల కేంద్రమైన ఉండి కాలింగ పేట కాలింగ కమ్యూనిటీ హాలులో

బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం 150 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా కేక్ కట్ చేసిన అనంతరం నరసింహారాజు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం 150 రోజుల్లో 53 వేల జల్లుతున్నాయని, వాటిని ప్రజలు తిప్పి కొట్టాలని వారు కోరారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాత పాటివాసు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగరవేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మి రంగారావు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-ఏలూరు: ప్రముఖ అభ్యుదయ వాది, సీపీఐ అభిమాని బొమ్మి రంగారావు ఆశయాలకు అనుగుణంగా కొత్తపేట గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలని సిపిఐ

రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం స్థానిక కొత్తపేట బొమ్మి రంగారావు స్మారక గ్రంథాలయం వద్ద బొమ్మి రంగారావు 28 వ వర్ధంతిని బొమ్మి రంగారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రంగారావు చిత్రపటానికి వారి తనయుడు ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొమ్మి మురళి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ట్రస్ట్ బోర్డ్ కార్యదర్శి చింతల సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బండి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గత 48 ఏళ్లుగా కొత్తపేటలో సిపిఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గ్రంథాలయం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రంథాలయ నిర్వహణకు, అభివృద్ధికి బొమ్మి రంగారావు కుటుంబ సభ్యులు ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి గత 3 దశాబ్దాలుగా ఎటువంటి ఆటంకం లేకుండా గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారన్నారు. బొమ్మి రంగారావు స్మారక గ్రంథాలయ ట్రస్ట్ బాధ్యులను ఆయన అభినందించారు. ఏఐటియుసి నాయకులు కడుపు కన్నయ్య, పుప్పాల కన్నబాబు, ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మి మురళి ,చింతల సూర్య నారాయణ మాట్లాడారు. అనంతరం చోడిదిబ్బ నరసింహం మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు బహురించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్నే పల్లి మధు, సిపిఐ నాయకులు చింతల దాల్నాయుడు, గేదెల నాగేశ్వరరావు, కొత్తల రాము, పాల రామకృష్ణ, పోలా భాస్కర్, కనకం జగన్, రెడ్డి నాగేశ్వరరావు, పాల జగ్గారావు, సారథి, తదితరులు పాల్గొన్నారు.

పెన్నుకు సంకెళ్ళా?

- భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవించండి

- చలసాని విజ్ఞప్తి

విశాలాంధ్ర -నూజివీడు టౌన్: స్వతంత్ర జర్నలిస్టు తులసి చందుపట్ల అసభ్యంగా వ్యవహరిస్తున్న మతోన్మాద చర్యలకు నిరసనగా బుధవారం నూజివీడు చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వద్ద అభ్యుదయ రచయితల

సంఘం నూజివీడు శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న రచయితలు, మేధావులు మతోన్మాదుల చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను, మతోన్మాదుల దుష్ట చర్యలను, సంఘ వ్యతిరేక శక్తుల ఆగడాలను ప్రశ్నించడం నేరమా అని పేర్కొన్నారు. అటువంటి ఘటనలను ప్రశ్నించిన స్వతంత్ర జర్నలిస్టు చందుపట్ల అసభ్యంగా వ్యవహరిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం, ఆవిడ ఫోటోలను మార్ఫింగ్ చేయడం వాటిని అసభ్యంగా చిత్రించి ప్రదర్శించటాన్ని అరసం తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను నిరోధించే హక్కు ఎవరికీ లేదని అటువంటి చర్యలకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి శిఖా ఆకాష్ మాట్లాడుతూ తులసి చందుకు అభ్యుదయ రచయితల సంఘం పూర్తి సంఘీభావాన్ని తెలియజేస్తున్నదని, ఆమె భావాలను మేము గౌరవిస్తామని, ఆమెకు వ్యతిరేకంగా మతోన్మాదులు చేస్తున్న దుష్ట చర్యలను ఎదుర్కొంటామని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం ప్రముఖ నాయకులు సోనీ, ఎస్ కే డి ప్రసాద్, ఈమని శేషయ్య, కార్మిక నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు ,చాట్ల పుల్లారావు, మేధావుల ఫోరం నాయకులు సి వి రావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు ఎర్రియ్య మృతి

విశాలాంధ్ర -తణుకు: పురపాలకసంఘం విశ్రాంత పారిశుద్ధ్య కార్మికుడు, తణుకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటి యుసి) నాయకుడు గూడెల్లి ఎర్రియ్య (76)బుధవారం తణుకులో తన నివాసంలో గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. ఎర్రియ్యకు భార్య, ఇరువురు కుమారులు, ఇరువురు కుమార్తెలు వున్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తూ ఎర్రియ్య ఎఐటియుసి కార్మిక హక్కుల సాధనకు జరిగే పోరాటాల్లో చురుగ్గా పాల్గొనేవారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ జరిగిన అనేక సమ్మె పోరాటాల్లో ఎర్రియ్య క్రియాశీలక పాత్ర నిర్వహించేవారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ అధ్యక్షుడు బొద్దాని నాగరాజు, గూడెల్లి ఎర్రియ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎర్రియ్య మృతికి తీవ్ర సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

తూర్పు కాపులు ఒకే పార్టీకి చెందినవారు కాదు

విశాలాంధ్ర -భీమవరం టౌన్: తూర్పుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ వ్యక్తిగతంగానే జనసేన పార్టీలో చేరారు తప్ప తూర్పుకాపు సంఘానికి ఎటువంటి సంబంధం లేదని తూర్పు కాపు సంఘం భీమవరం పట్టణ కార్యదర్శి ముల్లి నరసింహామూర్తి పేర్కొన్నారు. బుధవారం భీమవరంలో జరిగిన విలేకరుల

సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రమోహన్ తూర్పుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షులని, మాది సంక్షేమ సంఘం కాదని, తూర్పుకాపులు అనేవారు ఒక పార్టీకి పనిచేసే వారు కాదని, ఏ పార్టీ సంఘానికి కృషి చేస్తోందో వారికే పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. వైసిపి ప్రభుత్వంతో ఎటువంటి ఇబ్బంది లేదని, అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నాడ శ్రీను, శివగణేష్, ముల్లి శ్రీనివాస్, పతివాడ రాజేంద్ర, జయరాం, జట్ల రాంబాబు, పరమేశ్వరరావు, గాంధీ, మునకాల నరసింహామూర్తి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా మేలైన సేవలు

- జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్‌సుందర్ రెడ్డి

విశాలాంధ్ర - భీమవరం: గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. బుధవారం పురపాలక సంఘం పరిధిలో 36 వ వార్డు శివరావు పేట, 37వ వార్డు సూర్యనారాయణపురం వార్డు సచివాలయాలను జిల్లా జాయింటు కలెక్టరు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొత్తం ఎంత మంది పని

చేస్తున్నారు, ఈ రోజు ఎంత మంది హాజరు అయ్యారని ఆయన ఆరా తీశారు. సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, సంక్షేమ పథకాల క్యాలెండరు, ప్రజా సమస్యల పరిష్కారం నివేదిక రిజిస్టరు, తదితర వాటిని జిల్లా జాయింటు కలెక్టరు పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం ఇంటింటి సర్వే ఎలా జరుగుతుందని ఆరా తీశారు. ప్రజలు ఇచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించి ఏ రోజు డేటా ఆ రోజు ఆన్లైన్ చేయాల న్నారు. ప్రజలకు సేవలను ఇంటి వద్దనే అందించేందుకు సచివాలయ వ్యవస్థ ఎంతో కీలకమని సచివాలయ ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజ లందరికీ అవగాహన కల్పించాలన్నారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట తహశీల్దారు వై. రవి కుమార్ , సచివాలయ, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర - ఏలూరు : స్థానిక మూడవ పట్టణ పరిధిలో జిల్లా అగ్రికల్చర్ డిపార్ట్మెంట్‌కి చెందిన గెస్ట్ హౌస్‌లో బాత్రూంలో వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతుడు జిల్లా అగ్రికల్చరల్ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ జి. తిరుపతయ్యగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. గత రెండు రోజులుగా గెస్ట్ హౌస్ లోనే ఉంటూ విధులకు హాజరు కావడం లేదని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులకు

సమాచారం అందించి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతికి కారణాలు పోలీసు విచారణలో పూర్తి తెలియాల్సి ఉంది.

అందరి సహకారంతో శనివారపు పేట సొసైటీ అభివృద్ధి

విశాలాంధ్ర-ఏలూరు: శనివారపు పేట విశాల సహకార పరపతి సంఘం అభివృద్ధి పథంలో పయనించడంలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఉన్నాయని ఏలూరు శాసనసభ్యులు ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు. నగర పరిధిలో శనివారపు పేట సొసైటీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆవరణలో పైలాన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముందుగా ఆళ్ల నాని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆళ్ళనాని మాట్లాడుతూ సొసైటీ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు సొసైటీ అభివృద్ధిలో ఎంతోమంది సేవలు అందించారన్నారు. ప్రస్తుతం ఈ సొసైటీ 30 కోట్లకు పైగా డిపాజిట్లు సేకరణలో ముందుందన్నారు. సొసైటీ అభివృద్ధిలో గతంలో పనిచేసిన చైర్మన్‌తో పాటు ప్రస్తుత చైర్మన్ పిల్లారి శెట్టి కృష్ణ కుమార్ కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా గతంలో పనిచేసిన మాజీ సొసైటీ చైర్మన్లను ఘనంగా సత్కరించారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-ఉండి: ఉండి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టుముక్కల రాము, కలిదిండి సీతా రామ రాజు తెలియజేశారు. ఉండి లయిన్స్ క్లబ్

ఆడిటరియంలో బుధవారం క్లబ్ సమావేశం రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారని ఆయన తెలిపారు. కొత్త కార్యవర్గం వచ్చే నెల జులై మొదటి తేదీ నుంచి పదవీ బాధ్యతలు చేపడుతుందని తెలిపారు. అధ్యక్షులుగా లయన్ వేగేశ్న అనంత లక్ష్మి, కార్యదర్శిగా కన్నెగంటి రూత్ కళ కోశాధి కారిగా సాగిరాజు సూర్య కుమారి, ఉపాధక్షులు సత్తి బ్రహ్మారెడ్డి, గాదిరాజు రంగరాజు, ఎల్‌సిఐఎఫ్ కో ఆర్డినేటర్‌గా సాగిరాజు సాంబ శివ రాజు, సర్వీస్ చైర్ పెర్సన్ ద్వారం పూడి నారాయణ రెడ్డి, మెంబర్ షిఫ్ చైర్మన్ కూనపరాజు రామరాజు, పరిపాలన ఛైర్మెన్ రుద్రరాజు నరసరాజు, మార్కెటింగ్ ఛైర్మెన్ ముదునూరి శివరామరాజు ఎన్నికయ్యారని చెప్పారు. తమకు అన్ని విధాల సహకరించిన సభ్యులకు, పత్రికా ప్రతినిధులకు రాము, సీతారామరాజు ధన్యవాదాలు తెలియ జేశారు.

ఘనంగా హాస్య రచయిత వెంకటరమణ జయంతి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : సినీ హాస్య రచయిత ముళ్ళపూడి వెంకటరమణ జయంతి వేడుక బుధవారం స్థానిక వెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో పట్టణ కళాకారుల సంఘం అధ్వర్యంలో

ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాకారుల సంఘం కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఒక తరం సినిమా రంగానికి తనదైన శైలిలో సేవలు అందించి మన భారతీయ చలన చిత్ర చరిత్రలో చాటి చెప్పిన ముళ్ళపూడి ఒకరని అన్నారు. కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, శోభనబాబు అసోసియేషన్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, తెలుగు పండితులు కలిగోట్ల గోపాలశర్మ మాట్లాడుతూ రెండు ముందు తరాల సినీ రంగాన్ని శాసించిన ముళ్ళపూడి బాపులు చిరస్మరణీయులని, వెంకటరమణ రచనలు, బాపు చిత్రాలు సమాంతరంగా నడిచాయని, సినిమా రంగానికి వీరు చేసిన సేవలు వర్ణించలేమని అన్నారు. కార్యక్రమంలో పులపర్తి శ్రీనివాస్, కలిదిండి శిరీష పాల్గొన్నారు.

పామాయిల్ మొక్కలు నరికిన వ్యక్తులపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: అక్రమంగా తోటలోకి ప్రవేశించి పామాయిల్ మొక్కలు నరికిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ కె. సతీష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామానికి చెందిన రావు శ్రీధర్ టి నరసాపురం మండలం మర్రి గూడెం గ్రామ పరిధిలో తనకు గల 4 1/2 ఎకరాల భూమిలో 6 నెలల క్రితం పామాయిల్ మొక్కలు వేసి ఈ నెల 27 వ తేదీన మధ్యాహ్నం ఆ పామాయిల్ మొక్కల్ని చూడటానికి వెళ్ళగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా తన తోట లోకి ప్రవేశించి సుమారు 300 పామాయిల్ మొక్కలు నరికివేసి లక్ష రూపాయల నష్టం కలిగించినట్లు శ్రీధర్ ఫిర్యాదుతో బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

గోడౌన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - కలిదిండి: నూతనంగా నిర్మిస్తున్న పిఎసిఎస్ గోడౌన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ఎక్కువ కాలం ఉండేలా నిర్మించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం మండలంలోని కోరుకొల్లు గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక

వ్యవసాయ పరపతి సంఘం గోడౌన్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎసిఎస్ గోడౌన్ నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. అనంతరం సాన రుద్రవరం గ్రామంలో ఎస్టీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు, ఏ ఎం సి వైస్ చైర్మన్ పాము. రవికుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు అంకెం. నరసయ్య, మాజీ జెడ్పిటిసి చెన్నం శెట్టి. కోదండరామయ్య, ఉప సర్పంచ్ సిహెచ్. నాగరాజు, సానా రుద్రవరం సర్పంచి నున్న. రాజేశ్వరి, వెంకటాపురం పిఎసిఎస్ అధ్యక్షులు వడ్లాని. పార్థసారథి, పంచాయతీరాజ్ బి. శ్రీనివాసరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వం అందిస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని రాచన్నగూడెం గ్రామంలో 159వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ నవరత్నాలలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. సచివాలయ వ్యవస్థను స్థాపించి ప్రజల వద్దకే పాలన అందిస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోర్స పోచమ్మ, జడ్పీటీసి మల్లం వసంతరావు, వైస్ ఎంపీపీ సోమ గాని శ్రీనివాసరావు, సచివాలయ మండల కన్వీనర్ వనమా రామకృష్ణ, సర్పంచ్ సున్నం వరలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు,బోధ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సంద ప్రసాద్, కేతిరెడ్డి రాఘవరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అక్కమ్మ కోనేరు రజక చెరువును కాపాడాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: స్థానిక రజకుల చెరువు, రజకుల కమ్యూనిటీ భవనాన్ని అభివృద్ధి చేయాలని అక్కమ్మ కోనేరు రజక చెరువును కాపాడాలని రజకుల సమస్యలను పరిష్కరించాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రజక సంఘం అధ్యక్షులు చాటపర్తి పోసిబాబు విజ్ఞప్తి చేశారు. స్థానిక అక్కమ్మ కోనేరు రజక చెరువు వద్ద బుధవారం పట్టణ రజక సంఘం అధ్యక్షులు చాటపర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ బి. భవాని ప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ భవానీ ప్రసాద్ మాట్లాడుతూ తమ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ నాయకులు కోనేటి చంటి, సంపంగి నాని, కసింకోట సతీష్, సూదివరపు నాని, కట్టుంగ సుబ్రహ్మణ్యం, మరం రమణ, గోవాడ పోతురాజు, సంపంగి రమణ, చిలంతరాజుల వెంకటేశ్వర రావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ కె. సతీష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఏపిగుంట పంచాయతీ మల్లప్పగూడెం గ్రామానికి చెందిన పొట్ట వెంకన్న బాబు ఎటువంటి అనుమతులు లేకుండా ఎర్రకాలువ లోని ఇసుకను అక్రమంగా తరలివస్తున్నారనే సమాచారంతో తన సిబ్బందితో ఏపిగుంట గ్రామ శివార్లలో బుధ వారం దాడి చేసి ట్రాక్టర్,ట్రాక్టర్ ట్రక్కు,ఒక యూనిట్ ఇసుకను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లుగా ఆయన తెలిపారు.

నాగరాజు దంపతులకు పవన్ కళ్యాణ్ పెళ్లి రోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఉండి: జనసేన ఉండి నియోజకవర్గ కన్వీనర్ జుత్తిగ నాగరాజు దంపతులకు బుధవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నాగరాజు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉండి నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై ఆరా తీశారు. జనసేన విజయానికి కృషి చేయాలని ఉండి నియోజకవర్గంలో జనసేన పార్టీ పటిష్ట పరచాలని నాగరాజుకు సూచించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల పనిచేయాలని వారు సూచించారు. ఏపార్టీకైనా, నాయకుడికైనా గెలుపు ఓటములు సహజమని అన్నింటినీ జయించిన వాడే నిజమైన నాయకుడని పవన్ కళ్యాణ్ సూచించినట్లు వారు తెలిపారు.

కులం పేరుతో ధూషించి చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: కులం పేరుతో ధూషించి చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి నట్లుగా ఎస్ ఐ కె సతీష్ కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొర్రంపాలెం గ్రామం శ్రీనగర్ కాలనీకి చెందిన మహిళ అదే గ్రామానికి చెందిన గొగ్గి పూర్ణచంద్రరావుకు వ్యవసాయ ఖర్చుల నిమిత్తం 2021 సంవత్సరం అక్టోబర్ నెలలో 3 లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చింది. ఇటీవల ఆమె కుమార్తెకు అనారోగ్యంగా ఉందని పూర్ణచంద్రరావు దగ్గరకు వెళ్ళి తనకు ఇవ్వవలసిన డబ్బులు అడుగగా తన శారీరక కోరిక తీర్చమని లేదంటే చంపేస్తానని బెదిరించి కులం పేరుతో దూషించినట్లు మహిళ ఫిర్యాదుతో ఎస్ఐ కె.సతీష్ కుమార్ ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసు నమోదు చేయగా పోలవరం డీఎస్పీ ఎ. శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

విశాలాంధ్ర-ఏలూరు: వారాహి యాత్రకు వస్తున్న స్పందనకు ఓర్వలేక పవన్ కళ్యాణ్ ని ఆళ్ల నాని విమర్శిస్తున్నారని జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు ఎద్దేవా చేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ నరసాపురం సభ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం అయ్యిందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఏలూరులో డ్రైనేజీ వ్యవస్థ చాలా తీవ్రంగా ఉందన్నారు. మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా నియంత్రించడంలో పోలీసు వ్యవస్థ విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పసువులకు గాలికుంటు వ్యాధి వ్యాక్సినేషన్

విశాలాంధ్ర - కరప : పశువులకు గొంతు వాపు, గాలి కుంటు వ్యాధి, దొమ్మ మొదలగు వ్యాధులకు గురువారం పశువుల ఆరోగ్య కేంద్రం నందు వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని వెటర్నరీ ఏడి సురేష్ బాబు తెలిపారు. కరప గ్రామంలో పంచాయతీ ద్వారా దండోరా వేయించామని అన్నారు. పశువులు గల పాడి రైతులు తప్పనిసరిగా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని సూచించారు .

రాష్ట్రంలో అరాచక పాలన

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, నేరాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బడేటి చంటి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏలూరు పవర్ పేట లోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి నాలుగు సంవత్సరాల రెండు నెలల పాలనలో రాష్ట్రం 46 ఏళ్ళ వెనక్కి వెళ్లిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కూల్చివేతలు, దోపిడీలు, ఆక్రమణలు అఘాయిత్యాలు, మత్తు పదార్థాలు, గంజాయి, మహిళలకు రక్షణ లేకుండా పోవడం తప్ప రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. రాష్ట్రానికి ఎటువంటి పరిశ్రమలు రాకపోవడంతో ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల యువత నిరాశకులోనై గంజాయి వంటి వాటికి బానిసలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిబోయిన శివప్రసాద్ ,చోడే వెంకటరత్నం,అర్ ఎస్ అర్ నాగేశ్వరరావు, బౌరతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంప్రదాయంలో నాలుగు నవరాత్రులు

విశాలాంధ్ర - అమలాపురం : శ్రీ విద్యా సంప్రదాయంలో నవరాత్రులు నాలుగు. చైత్రమాసంలో నవరాత్రులను లలితా లేదా శ్రీరామ లేదా వసంత నవరాత్రులుగా, ఆశ్వీయుజమాసంలో నవరాత్రులను దేవీ లేదా దుర్గా లేదా శరన్నవరాత్రులుగా ప్రసిద్ధిగాంచిన వని, ఇవి రెండూ అందరికీ తెలుసని బ్రహ్మశ్రీ వేము శివకుమార్ తెలిపారు. విశ్వశాంతి, లోకకళ్యాణార్థం శ్రీ ఆదిశేష నిలయమునందు నిర్వహిస్తున్న వారాహి షోడశరాత్రి పూజా మహోత్సవాలలో భాగంగా తొమ్మిదోవరోజు నిగ్రహవారాహి పూజలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాఘమాసంలో నవరాత్రులను శిశిర లేదా శ్యామలా నవరాత్రులు అంటారని, ఇవి మూడోవ నవరాత్రులని, ఆషాడ మాసంలో వచ్చే నవరాత్రులను శాకంబరీ లేదా వారాహి నవరాత్రులు అంటారని, ఇవి నాలుగోవ నవరాత్రులని వివరించారు. హిరణ్యాక్షున్ని సంహరించేందుకు అవతరించిన వరాహస్వామి యొక్క శక్తి స్వరూపమే వారాహి అని, శ్వేతవరాహకల్పే అని మనం ప్రతీ సంకల్పంలో చెప్పుకునే వారాహి అమ్మవారు కోట్ల సంవత్సరాలదేవతన్నారు. శ్వేతవరాహం అత్యంత పురాతనమైన అవతారమని, ఎంతో శక్తివంతమైన వారాహి నవరాత్రులను గుప్త లేదా రహస్య నవరాత్రులుగా తంత్ర శాస్త్రాలు అభివర్ణించాయని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా జరుపుకునే నవరాత్రులను ఇలా సామూహికంగా నిర్వహించటం చాలా అరుదని, అత్యంత విశేషమైన షోడశరాత్రులను భక్తులు వినియోగించు కోవలసినది గా శివకుమార్ విజ్ఞప్తి చేశారు.

గురు పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక శేషగిరిరావుపేట,ఐ ఎల్ టి డి, పాత ఊరులోని సాయిబాబా మందిరాల్లో జూలై 3 గురు పౌర్ణమి రోజున ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. దైవజ్ఞ రెడ్డి సురేష్ శర్మ నేతృత్వంలో ఉభయగోదావరి జిల్లాల వేద పండితులతో నవమి వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు పడాల సత్తిరెడ్డి (గురు స్వామి) తెలిపారు.ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, పడాల సత్తిరెడ్డి పద్మావతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. గణపతి పూజ పుణ్యా వచనం, మండపారాధన పూజలు, మహాసంకల్పం, 36 రకాలతో ద్రవ్యాభిషేకం, పుష్కర నది జలాలతో అభిషేకం, లక్ష బిల్వార్చన, విశేష పుష్పార్చన, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ దత్త సాయి హోమం, నీరాజనం, మంత్రపుష్పములు తదనంతరం తీర్థప్రసాదం జరుగుతుందని రాజు గురు స్వామి తెలిపారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - గోపాలపురం : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర బాబు డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక జె బి స్కూల్ వద్ద గన్వాడీలకు వేతనాలు పెంచాలని,ఐ సి డి ఎస్ బలోపేతానికి బడ్జెట్లో నిధులు పెంపుదల చేయాలని అంగన్వా డీలకు జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ,అంగన్వాడీల పోరు యాత్రలో సుందరబాబు డిమాండ్ చేశారు. గోపాలపురంలో జరిగిన సభకు ప్రాజెక్టు కార్యదర్శి ఎన్.రామలక్ష్మి అధ్యక్షత వహించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి వ్యవస్థ నిరివర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నాయని, అందులో భాగంగానే నూతన విద్యా విధానం పేరుతో,అంగన్వాడీ కేంద్రాల్లో పాఠశాలల విలీనం చేస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ కి బడ్జెట్లో నిధులు కేటాయింపు తగ్గించి వర్కర్లకు ఆయాలకు ఇవ్వాల్సిన సౌకర్యాలు పెంచకుండా తగ్గిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.చిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ వారి సమస్యల పరిష్కారం చేయలేదని అన్నారు. సమస్యలు పరిష్కరించ మంటే నిర్బంధాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. వేతనాలు తక్కువైనా పని ఒత్తిడి మాత్రం తీవ్రంగా ఉందని అన్నారు. ఈ పోరు యాత్ర జాతాకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యంబ జిల్లా కార్యదర్శి కే.బేబీ రాణి, బి. మార్తమ్మ అన్నపూర్ణ ఎం. మార్తమ్మ నాయకత్వం వహించారు. ప్రాజెక్ట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు తక్షణమే అందజేయాలి

విశాలాంధ్ర - పిఠాపురం : టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలు లబ్దిదారులకు తక్షణమే అప్పజెప్పాలని పిఠాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ వారం రోజుల పాటు రిలే నిరాహార దీక్షలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు 7వ రోజు బుధవారం మహిళా నాయకులతో కలిసి లబ్దిదారులకు మద్దతుగా లక్ష్మిదేవి వర్మ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ అద్దె ఇళ్ళలో ఉంటూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లబ్దిదారులకు తక్షణమే గృహాలు అప్పగించాలని, నిత్యవసర ధరలు, విద్యుత్, ఇరత అన్నింటి పై టాక్స్ వేయుట ద్వారా పేదలకు సంక్షేమ పథకాలు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దెలు కట్టలేక టిడ్కో ఇల్లు లబ్దిదారులు, అప్పులు పాలవుతున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం తక్షణమే ఇవ్వాలని అన్నారు. దీక్ష విరమణ అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జి వర్మతో పాటుగా నాయకులు, ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు.

వసతుల కల్పనలో రాష్ట్రం వెనుకంజ

విశాలాంధ్ర -ముసునూరు: కనీస మౌలిక సదుపాయాలు కల్పించ డంలో ఆంధ్రరాష్ట్రం వెనుకంజులో వుందని నూజివీడు నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటే శ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని రమణక్కపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో గానీ, ముసునూరు మండలంలోగానీ అన్యాయం జరుగుతున్నా ప్రశ్నించే నాథుడే లేడన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో వుంటే రాజధాని నిర్మాణం,పోలవరం నిర్మాణం, చింతల పూడి ఎత్తిపోతల పథకం పూర్తయ్యేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, కార్పోరేషన్ల రుణాలు లేవన్నారు. ఫారెస్టు, పోరంబోకు భూముల ఆక్రమణ ఎక్కువైందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు దేవినేని ధలరామ్, మండల ప్రధాన కార్యదర్శి కందుల పిచ్చియ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు రంగు ఆంజనేయులు, ఉప్పే సత్యనారాయణ, రంగు వాసు, రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు, మెదరమెట్ల సురేంద్ర పాల్గొన్నారు.

ఆలమూరు రైతు బజారు పరిశీలన

విశాలాంధ్ర - ఆలమూరు : ఇటీవల వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా 20 లక్షల నిధులతో మండల కేంద్రమైన ఆలమూరులో ప్రారంభించిన రైతు బజార్‌ను అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక తహసీల్దార్ ఐవీ శెట్టి పరిశీలించారు. ముందుగా ఇంచార్జ్ ఎస్టేట్ అధికారి జి సుబ్బారావు రైతు బజార్లో ఏర్పాటు చేసిన కూరగాయల ధరల సూచిక పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో కూరగాయలు విక్రయించే వారు కొనుగోలుదారులకు ఏటువంటి నాణ్యతలోపం లేనటువంటి కూరగాయలతో పాటుగా ప్రభుత్వం నిర్ణయించే ధరలతో కూరగాయలు అందించే విధంగా ఎస్టేట్ అధికారి చర్యలు చేపట్టాలని, పారిశుధ్య విషయంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పంచాయతీ కార్మికులతో ప్రతిరోజు శానిటేషన్ చేయించాలన్నారు.

మోదీ 9 సంవత్సరాల సుపరి పాలనపై ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - కిర్లంపూడి : భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 9 వసం తాల సుపరి పాలనపై బుధవారం కిర్లంపూడి మండలంలో పలు గ్రామాలల్లో ప్రజలకు వివరిస్తూ మండల బీజేపీ శ్రేణులు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.మండల బిజెపి అధ్యక్షుడు యదాలి రాంబాబు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలుకు మోదీ అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు, వారి నాయకత్వ పని తీరు ఆమోగం అని రాంబాబు కొనియాడారు. అగ్రగామి దేశం ఐన అమెరికాలో మోదీ ప్రసంగిస్తూ ఎప్పుడూ మీ దేశ “ఆంగ్ల పద్యములను” మా పిల్లలు అనుసరిస్తే నేడు మా “నాటు నాటు” పాటను మీ యువత అనుసరిస్తుందని చెప్పారు. అంటే మా దేశం మీ దేశం కంటే అభివృద్ధి పథంలో నడుస్తుందని చెప్పగలిగే దమ్ము, ధైర్యం, నిజాయితీ కలిగిన ఏకైక నాయకుడు మోదీ కిర్లంపూడ మండల బీజేపీ అధ్యక్షుడు యడాలి రాంబాబు, ఈ గృహ సంపర్క కార్యక్రమం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఉపాధ్యక్షుడు బత్తుల సూరిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉన్నతికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - మండపేట : దివ్యాంగుల ఉన్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవద్దుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 10 మంది దివ్యాంగులకు రూ.9.2 లక్షల విలువైన మూడు చక్రాల మోటారు సైకిళ్లను ఎమ్మెల్సీ తోట పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి అధ్యక్షతన బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిపుచ్చుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజుబాబు, మున్సిపల్ కమిషనర్ టి రామ్‌కుమార్, సంస్థ చైర్‌పర్సన్ ముంతాజ్‌పఠాన్, వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాద్, పిల్లి శ్రీనివాస్, మెండు బాపిరాజు, గ్రంధి శ్రీనివాస్, మారిశెట్టి సత్యనారాయణ, శెట్టి కళ్యాణి, మొండి భవాని, మలసాని సీతా మహాలక్ష్మి, వైసీపీ రూరల్ కన్వీనర్ పిల్లా వీరబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు ముక్కా సుబ్రహ్మణ్యం, యారమాటి వెంకన్నబాబు, ముక్కా దాలయ్య, పెంకే గంగాధర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

దళితులను ఆదుకున్నది జగన్ ప్రభుత్వమే

విశాలాంధ్ర-కొవ్వూరు : దళితులకు ఎక్కడ ఏ కష్టం వచ్చినా వెంటనే ఆదుకున్నది వైసీపీ ప్రభుత్వమేనని హోంమంత్రి తానేటి వనిత స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఒక పత్రికలో అవాస్తవాలను ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. బుధవారం కొవ్వూరు క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఏ సామాజిక వర్గానికి చెందిన మహిళపై దాడి జరిగినా వెంటనే స్పందించిందన్నారు. దాడులు జరిగిన ఘటనలకు సంబంధించి వెను వెంటనే పార్టీలకు అతీతంగా ఎంతటివారైనా చర్యలు తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో దారుణాలు జరిగాయని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయంగా, సామాజికంగా దళితులకు ఎన్నో అవకాశాలు కల్పించారన్నారు. రాష్ట్రంలో ప్రతి వర్గం మహిళ ఆనందంగా, సంతోషంగా ఉన్నామని చెబుతున్నా ఆ పత్రికలకు ఎందుకు కనిపించడలేదన్నారు.

అల్లూరి విగ్రహాన్ని పున:ప్రతిష్టించాలి

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం : నాడు- నేడు అభివృద్ధి పనులలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చదువుకున్న ఉల్లితోట బంగారయ్య మున్సిపల్ స్కూల్లో తొలగించబడిన అల్లూరి విగ్రహాన్ని జూలై 4వ తేదీ అల్లూరి జయంతిలోగా పున:ప్రతిష్టించాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు స్పందనలో కూడా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని, ఇప్పటివరకు ఏ విధమైన చర్యలు తీసుకొనబడలేదని పడాల ఆవేదన చెందారు. ఆ స్కూల్లో ఒకటవ తరగతి నుండి ఆరో తరగతి వరకు చదువుకున్న అల్లూరి పేరును పెట్టాలని, స్కూల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు ఒకసారి స్కూలు సందర్శించాలని జిల్లా కలెక్టర్ ను, ఎంపీ మార్గాని భరత్ రామ్‌ను కోరారున గోదావరి గట్టున ఉన్న అల్లూరి నిలువెత్తు కాంస్య విగ్రహానికి రంగులు వేయించి జూలై 4న జరిగే అల్లూరి 125వ జయంతి ముగింపు ఉత్సవం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనంగా జరపాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగిందని, ఇప్పటివరకు ఏ విధమైన కార్యాచరణ జరగలేదని స్వాతంత్ర్య పోరాటంలో దేశం కోసం ప్రాణాలర్పించిన అల్లూరి పట్ల నిర్లక్ష్యం తగదని పడాల హెచ్చరించారు.

కనుల పండుగుగా అమ్మవారి జాతర ముగింపు

విశాలాంధ్ర - సీతానగరం: కనుల పండుగుగా అమ్మవారి జాతర ముగింపు. కూనాలమ్మ తల్లి పుష్కర జాతర బంధు,మిత్రులతో కళకళలాడిన గ్రామం. మండలంలో గల కూనవరం గ్రామ దేవత జాతర ముగింపులో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో అమ్మవారి జాతర్లకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఈ జాతర సమయంలో ఇతర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించడం జరుగుతుందని ప్రతి ఇంట ఎంతో సందడి వాతావరణం నెలకుంటుందన్నారు. 12 సవంత్సారాలకు ఒక సారి జరిగే అమ్మవారి చల్లని ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని,రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎన్ బి నారాయణ మొదలగు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీడీపీ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - నిడదవోలు : ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు రాష్ట్ర ప్రజలకు చాలా అవసరమని నియోజకవర్గ టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ అన్నారు. టీడీపి గెలుపు కోరుతూ నిడదవోలు టౌన్ లో ఇందిరానగర్ 13 వ వార్డులో ఇంటింటికి టీడీపీ విస్తృత ప్రచారాన్ని కుందుల విస్తృత శ్రేణులతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంచారు. టీడీపి గెలుపు ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం మాజీ అధ్యక్షులు గూడపాటి వెంకట్రావు, తెలుగుదేశం నాయకులు వాకలపూడి వెంకటరత్నం, తెలుగు యువతమాజీ అధ్యక్షులు యస్ కే.బాబు, గుడ్ల బుజ్జి,తిరమశెట్టి గణేశ్వరరావు, ముద్దబోయిన గంగారాం, గిద్దా పండు, శ్రీమంతుల వెంకటేశ్వర్లు,సాకు సాయి, పలువురు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

జగనన్న సురక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : వచ్చే నెల నుండి నిర్వహించే జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేయాలని జిల్లా గిరిజన సంక్షేమాధికారి పి. విజయశాంతి ఆదేశించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని వాలు తిమ్మాపురం సచివాలయంలో పర్యటించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులకు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. లబ్ధి పొందని వారిని గుర్తించి ప్రతి ఒక్కరికి సంక్షేమం అందేలా చూడాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందన్నారు. నెలరోజుల పాటు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయశాంతి సూచించారు. ఆమె వెంట ఎంపిడిఓ అశోక్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వరసాల శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కిర్లంపూడి : వచ్చే నెల నుండి నిర్వహించే జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేయాలని కిర్లంపూడి ఎంపిడిఓ బడే రాజేశ్వరరావు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని గెద్దానాపల్లి 1,2 సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులకు పలు సలహాలు,సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. లబ్ధి పొందని వారిని గుర్తించి ప్రతి ఒక్కరికి సంక్షేమం అందేలా చూడాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందన్నారు. నెలరోజుల పాటు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లను రాజేశ్వరరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - కరప : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో కే అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు పాల్గొని సచివాలయ సిబ్బందికి జగనన్న సురక్ష పథకం పై శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ప్రజలకు కావలసిన సర్టిఫికెట్స్‌ను సత్వరమే అందించేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులకు పాల్గొన్నారు.